### మల్టీ లెవల్ మార్కెటింగ్‌తో మల్టీ లెవెల్ మోసం చేసిన

# ఘనుడి అరెస్టు

- 8.40లక్షల సామాగ్రి స్వాధీనం






**మిర్యాలగూడ నవభూమి, మార్చి 10:-** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో మల్టీ లెవెల్ మార్కెటింగ్ పేరుతో మోసం చేసిన మల్టీ లెవెల్ ఘనుడిని ఒన్ టౌన్ పోలీసులు అరెస్టు చేశారని డీఎస్పీ కె. రాజశేఖర్ రాజు తెలిపారు. సోమవారం స్థానిక ఒన్ టౌన్ పోలీసు స్టేషన్లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాసదుతూ సూర్యాపేట, వరంగల్, నల్లగొండ జిల్లాల ప్రజలకు నాసిరకం వస్తువులను అధిక ధరలకు అమ్మి, వారికి ఐడి క్రియేట్ చేసి అనంతరం మరికొంతమందిని సభ్యులుగా చేర్పిస్తే భారీ కమిషన్ ఇస్తానని ఆశ చూపి మల్టీ లెవెల్ మార్కెటింగ్ పేరున ప్రజల నుండి డబ్బులు గుంజి ఏతేర్నల్ ఎంపైర్ వ్యవడతాకుడినని చెప్పిన హనుమకొండ జిల్లా మండల్ కు చెందిన మోటపోతుల వెంకటేష్ ను అరెస్టు చేసినట్టు ఆయన తెలిపారు. అతని నుండి 32" క్రిస్టల్ క్యూ 4కె - 4 టీవీలు, క్వాంటుం యుహెచ్‌ఓ టీవీ 4కె -55"1 టీవీ, బిపిఎల్ క్యూఎల్ఎడ్ 32"3టీవీలు, విర్లపూల్ 7కెజి రూ. 32,000 వాషింగ్ మిషన్, 3 స్కూటీలు ,2 ఎకాటెక్ బైక్లు, 1 ఆపిల్ ఐ ఫోన్, సాంట్రో కార్ మొత్తం రూ.8.40లక్షల విలువైన సామాను స్వాధీనం చేసుకున్నమన్నారు. 16500 రెండు స్లాబులు నిర్ణయించి అలా చెల్లించిన వారికి ఆ స్లాబ్ ప్రకారం వస్తువులు ఇవ్వడంతో పాటు ఒక ఐడి క్రియేట్ చేసి అలా ఒక్కొక్కరు ఇద్దరు చొప్పున కంపెనీలో జాయిన్ చేయిస్తే ప్రతి ఐడీకి 1200, 2400 చొప్పున పారితోషికం ఇస్తామని నమ్మబలికి మిర్యాలగూడ సూర్యాపేట వరంగల్ లో సుమారు 600 మంది నిరుద్యోగులను చేర్పించి మోసం చేసినట్టు తెలిపారు. భారీ కమిషన్ తో పాటు విలువైన వస్తువులు పారితోషకంగా ఇస్తామని నమ్మబలికి మోసం చేశాడని మిర్యాలగూడ చెందిన బొంగరాల సంజీవ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసినట్టు తెలిపారు. ఈ కంపెనీకి ఎంత ఇంకెవరైనా మోసపోయినట్లయితే పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేయాలని కోరారు. కేసును ఛేదించిన సిబ్బందిని అభినందించారు. సమావేశంలో ఇన్చార్జి సిఐ పి నాగార్జున, ఎస్ఐ ఎ.సైదిరెడ్డి, బి. శ్రీనివాస్ కానిస్టేబుల్ వీరబాబు ఉన్నారు.

## ప్రభుత్వ కళాశాల్లోనే మెరుగైన విద్య





# నవభూమి నల్లగొండ అనుబంధం

11 మార్చి ,2025 మంగళవారం పేజీలు:3

www.epaper.navabhoomi.in


### ప్రణయ్ హత్య కేసులో

# న్యాయం గెలిచింది

- కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పరుశురాములు
- నల్గొండ జిల్లా కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం
- కుల దురహంకారులకు కనువిప్పు కలగాలి
- ప్రణయ్ కుటుంబానికి రక్షణ కల్పించాలి





**మిర్యాలగూడ నవభూమి మార్చి 10:-**2018 సం.లో కోటి రూపాయలు సుపారీ ఇచ్చి మారుతిరావు అత్యంత కిరాతకంగా ప్రణయ్ ను హత్యగావించాడు. పెరుమాళ్ల ప్రణయ్ హత్య కేసులో నల్గొండ జిల్లా కోర్టు ఒకరికీ ఉరిశిక్ష మరో ఆరుగురికి జీవిత ఖైదు శిక్ష విధిస్తూ ఇచ్చిన తీర్పును కులవక్ష వ్యతిరేక పోరాట సంఘం స్వాగతించింది ..ఈ తీర్పుతో కుల దురహంకారులకు కనువిప్పు కలగాలని న్యాయం గెలిచిందని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెముడాల పరుశురాములు అన్నారు సోమవారం నల్గొండ జిల్లా కోర్టు ప్రణయ్ హత్య కేసులో ఇచ్చిన తీర్పు సందర్భంగా ఆయన .ఈ సందర్భంగా ఆయన విడుదల చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ 2018లో వైశ్య కులానికి సంబంధించిన అమృతను కులాంతర వివాహం చేసుకున్నాడనే పేరిట పెరుమాండ్ల ప్రణయ్ అనే దళిత యువకుడిని అత్యంత కిరాతకంగా కోటి రూపాయలు ఇచ్చి హత్యగావింపజేసిన మారుతి రావు 2020లో ఆత్మహత్య చేసుకున్నాడని మిగిలిన ఏడుగురు నిందితులలో ఏ2 శర్మకు ఉరిశిక్షతోపాటు మరో ఆరుగురికి జీవిత ఖైదు విధించి ఇచ్చిన తీర్పును కెవిపియ సంపూర్ణంగా స్వాగతిస్తుందన్నారు.ఈ తీర్పు తర్వాత ప్రణయ్ కుటుంబానికి అమృత బాలస్వామికి పూర్తిస్థాయి రక్షణ కల్పించాలని వారు కోరారు రాష్ట్రంలో 128 కుల దృహంకార హత్యలు జరిగాయన్నారు నల్గొండ జిల్లా కోర్టు ఇచ్చిన తీర్పు మిగిలిన చోట జరిగిన కుల దురహంకారులకు కనువిప్పు కలగాలన్నారు కుల దురహంకారులను పౌర సమాజం ప్రజా సంఘాలు రాజకీయ పార్టీలు తీవ్రంగా ఖండించాలన్నారు నాడు మారుతిరావుకు మద్దతుగా హాబతకులకు అండగా నల్గొండలో ప్రదర్శన చేసిన మతోన్మాదుల వైఖరి ని ఖండించాలన్నారు రాష్ట్రంలో మరో కుల దురహంకార హత్య జరగకుండా చూడాలని ఆయన కోరారు ఈ తీర్పు వెలువడిన తర్వాత నిందితుల తరఫున ఉన్న బంధువులు గాని కిరాయి హంతకులు గాని ప్రణయ్ కుటుంబానికి ప్రాణ నష్టం తలపెట్టే ప్రమాదం ఉందన్నారు జిల్లా పోలీసులు పూర్తిస్థాయి రక్షణ కల్పించాలని వారు కోరారు ఈ పోరాటంలో మొదటి నుంచి కులవక్ష వ్యతిరేక పోరాట సంఘం నాడు ప్రణయ్ డెడ్ బాడీతో సుమారు 24 గంటలపాటు పోరాటంలో ప్రముఖంగా నిలబడిందన్నారు అమృతకు అండగా ఢిల్లీ నుంచి పార్లమెంటు సభ్యులను రప్పించిందన్నారు తమిళనాడులో కుల దురహంకార హత్యకు గురైన ఆ పోరాటంలో గెలిచిన కౌసల్య ను అమృతకు భరోసా ను ఇప్పించడం జరిగిందన్నారు. పోరాటంలో న్యాయం వైపు బాధితుల తరపున నిలబడ్డ న్యాయవాదులకు పోలీసులకు మీడియాకు కేవీపీఎస్, పోరాటంలో నిలబడ్డ సామాజిక సంఘాలకు కెవిపిఎస్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు .

## మాటలేనా..?అభివృద్ధి ఉందా?




## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

### స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న చైతన్య పాఠశాల విద్యార్థులు



భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి మార్చి 10 భూదాన్ పోచంపల్లి మండలంలోని జిబ్లక్‌పల్లి గ్రామంలో గల చైతన్య గ్రామర్ హైస్కూల్లో స్వపరిపాల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులై తమ పాఠశాల నిర్వహణలో భాగస్వాములవారు.ఈ సందర్భంగా విద్యార్థుల వివిధ హోదాల్లో పాఠశాలకు ఆస్మిక తనిఖీలు నిర్వహించి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పంతంగి భాస్కర్ చారి మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమమైన క్రమశిక్షణతో విద్యాబోధన ద్వారా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ శ్రవణ్ కుమార్, ఉపాధ్యాయులు జ్యోతి, కళ్యాణి, పద్మ, సుజాత, సరిత, వనిత, మనిషా, లావణ్య, అఖిల, తదితరులు ఉన్నారు.

## మిర్యాలగూడ రూరల్ ఎస్ఐగా లక్ష్మయ్య



మిర్యాలగూడ నవభూమి, మార్చి 10:- మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ-1 గా ఎం.లక్ష్మయ్య సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు చౌటుప్పల్ లో పని చేస్తున్న ఆయన బదిలీపై మిర్యాలగూడ రూరల్ స్టేషన్ కు వచ్చారు. మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ-1 గా ఉన్న పి. లోకేష్ ఐజి కార్యాలయానికి రిపోర్టు చేశారు. మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్లో దీంతో ముగ్గురు ఎస్ఐలు అయ్యారు.

## 2 నెలల తర్వాత జరిగిన ప్రజావాణికి 2 ఫిర్యాదులు

మిర్యాలగూడ నవభూమి, మార్చి 10:- మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో సుమారు రెండు ఫిర్యాదులు వచ్చాయని సబ్ కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ శర్మ తెలిపారు. ఎన్నికల కోడ్ ఉండటం వల్ల రెండు నెలల అనంతరం ప్రజావాణి నిర్వహించడం వల్ల తక్కువగా ఫిర్యాదులు అందాయని, వచ్చిన ఫిర్యాదులను ఆయా శాఖలకు పంపించడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రజావాణిలో మిర్యాలగూడ తహసీల్దార్ ఎన్. హరిబాబు, డీఎల్పీఓ రాఘవరావు, ఎంపిడిఓ ఎం.శేషగిరిశర్మ, ఐసీడీఎస్ మిర్యాలగూడ, దామరచర్ల ప్రాజెక్టుల ప్రాజెక్ట్ ఆఫీసర్స్ రేఖల మమత, ఎన్. చంద్రకళ, హార్టికల్చర్ ఆఫీసర్ ఎస్కె నసీమ మెహరీన్, పంచాయతీ రాజ్, నీటిపారుదల, ఆర్డబ్ల్యుఎస్, ఆర్ అండ్ బి, మిషన్ భగీరథ డిఇఇలు వెంకటేశ్వరరావు, ఎంబి బేగ్, పాపారావు, ఎండి. అహ్మదుల్లా, మోతీలాల్, ఎఇఇ మానస, విద్యుత్ సబ్ ఇంజనీర్ జి. నవీన్, ఎంఇఓ ఎల్. బాలునాయక్, ఎఇఓ షఫీ, మునిసిపల్ ఎస్ఎ శంకర్ లు పాల్గొన్నారు.



# ప్రభుత్వ కళాశాల్లోనే మెరుగైన విద్య

◆ కెఎన్ఎం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భీమార్జునారెడ్డి



మిర్యాలగూడ నవభూమి మార్చి 10:-ప్రభుత్వ విద్యాసంస్థలు సమాజంలోని అన్ని వర్గాల విద్యార్థులకు సమాన అవకాశాలను కల్పించడంలో ప్రధాన పాత్ర వహిస్తున్నాయని, ఆర్థికంగా, సామాజికంగా, సాంస్కృతికంగా వేరువేరుగా ఉన్న విద్యార్థులకు గుణాత్మక, మెరుగైన విద్యను అందించడానికి కావాల్సిన అవకశాలను ప్రభుత్వ కళాశాలలు కలిగి ఉన్నాయి కనుక విద్యార్థినీ విద్యార్థులు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని కెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ మల్లిరెడ్డి భీమార్జునరెడ్డి పిలుపునిచ్చారు. కళాశాల ప్రచార నిమిత్తం గోడపత్రికను, కరపత్రాన్ని ఆవిష్కరించిన ఆయన మాట్లాడుతూ కళాశాలలో శిక్షణ పొందిన అధ్యాపకులతో పాటు అధునాతన సౌకర్యాలతో కూడిన ల్యాబులు, మంచి నీటి సౌకర్యం కొరకు ఆర్ఓ ప్లాంటు, పారిశుద్ధ్యం, ఇతర సాంకేతిక వసతులు కలిగి ఉన్నాయని తెలిపారు.నూతన భవనం, ల్యాబుల నిర్మాణం,ఈ సంవత్సరం సుమారు ఐదు కోట్ల రూపాయలతో నూతన భవన నిర్మాణం జరగడమే కాక ల్యాబులను విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడమైనదని ఆయన తెలిపారు. ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు సమాజం పట్ల, విలువల పట్ల, సమానత్వం, వ్యక్తిత్వ వికాసం మరియు మానవ హక్కుల మీద అవగాహన పెరిగేలా విద్యాబోధన జరుగుతుందని తెలిపారు.పిజి ఇతర పోటీ పరీక్షలకు ప్రత్యేక తరగతులు కళాశాలలో విద్యార్థులకు రెగ్యులర్ తరగతుల అనంతరం పిజి ఇతర పోటీ పరీక్షలకు ప్రత్యేక తరగతులు, స్కిల్ బిల్డి%శీ%గ్ అండ్ ట్రైనింగ్ (ఎస్బిటీ) అనేపేరుతో ప్రత్యేక తరగతుల ద్వారా విద్యార్థులలో సృజనాత్మకత, సంభాషణా నైపుణ్యాలు, నాయకత్వం, సామాజిక బాధ్యతలు వంటి అంశాలపై బహుముఖ ప్రజ్ఞ పెరిగే విధంగా తరగతులు నిర్వహింప బడుతున్నాయని, వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# మాటలేనా..?అభివృద్ధి ఉందా?



మోత్కూరు, నవభూమి, : తుంగతుర్తి ఎమ్మెల్యే సామేలు మా టలే ఉన్నాయని చేతలు మాత్రం (అభివృద్ధి పనులు) లేవని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ మాజీ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి విమర్శించారు. ఆదివారం మోత్కూరు మండలం దత్తప్పగూడెంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉచితాలు బంద్ చేస్తానని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డికి వాటి ని నిలిపి వేసే దమ్ముందా? అని సవాల్ విసిరారు. సీఎం రేవంత్‌రెడ్డి బ్రోకర్ లా, ఎమ్మెల్యే మందుల సామేలు జోకర్‌లా మాట్లాడుతున్నారని దుయ్యబట్టా రు. నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేస్తానని చెప్పిన ఎమ్మెల్యే సామేలు 15 నెలలు గడిచినా కొత్తగా చేపట్టిన అభివృద్ధి పనులేమీ లేవన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సామేలు హరీష్‌రావు ఇంటి చుట్టూ తిరిగి బతిమిలాడుకుంటే ఆయన అప్పటి సీఎం కేసీఆర్‌కు చెప్పి ఆయనకు గిడ్డంగుల చైర్మన్ పదవి ఇప్పించారన్నారు. నాడు గిడ్డంగుల చైర్మన్ పదవి ఇవ్వడంవల్లే ఈ రోజు కాంగ్రెస్ ఆయనకు టికెట్ ఇచ్చి ఎమ్మెల్యేను చేసిందన్న విషయం ఆయన మర్చిపోయారన్నారు. ఎమ్మెల్యే సామేలు బీఆర్ఎస్ నేతలను తిట్టడం మాని, నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేయాలన్నారు.ఇప్పటికే మీ కార్యకర్తలే మిమ్మలను గ్రామాల్లోకి రానివ్వడం లేదు, ఇక మేము కూడా తోడైతే మీరు నియోజకవర్గంలో అడుగు కూడా పెట్టలేరన్నా రు. సమావేశంలో బీఆర్ఎస్ మోత్కూరు, అడ్డగూడూరు మండలాల అధ్యక్షు లు పొన్నెబోయిన రమేష్, కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, మోత్కూరు పట్టణ అధ్యక్షు డు జంగ శ్రీనివాస్, మార్కెట్ మాజీ చైర్మన్లు కొనతం యాకూబ్‌రెడ్డి, చిప్పలపల్లి మహేంద్రనాథ్, మాజీ సర్పంచ్ ఆర్.నాగయ్య, నాయకులు కొండా సోంమల్లు, గజ్జి మల్లేష్, సామ పద్మారెడ్డి పాల్గొన్నారు.

## రాజీవ్‌గాంధీ సేవలు మరువలేనివి

రామన్నపేట, నవభూమి, : దేశ అభ్యున్నతికై దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీ చేసిన సేవలు మరువలేనివని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కొనియాడారు. రామన్నపేట పోలీసుస్టేషన్ సమీపంలో కాంగ్రెస్‌నేత, మాజీ ఎంపీటీసీ వనం హర్షిణి చంద్రశేఖర్ ఏర్పాటు చేసిన రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఆదివారం వారు ఆవిష్కరించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి, దేశానికి రాజీవ్‌గాంధీ అనేక సేవలు చేశారని, ఆయన ఆశయ సాధనకు కార్యకర్తలు ముమ్మరంగా కృషి చేయాలన్నారు. దేశంకోసం జవహర్‌లాల్ నెహ్రూ ప్రాణాలను త్యాగం చేశారన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సిగిరెడ్డి మల్లారెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మొహమ్మద్ జమీరుద్దీన్, నాయకులు నంద్యాల భిక్షంరెడ్డి, గంగుల రాజిరెడ్డి, జింకల ప్రభాకర్, గంగుల కృష్ణారెడ్డి, పున్న రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## వేసవికి ముందే వెతలు

నల్లగొండ, నవభూమి, జిల్లా వ్యాప్తంగా భూగర్భజలాలు అడుగంటిపోతున్నాయి. ఫిబ్రవరి, మార్చి రెండో వారంలోనే పరిస్థితులు ఈ విధంగా ఉంటే రాబోయే రోజుల్లో మరింత ప్రమాద ఘంటికలు మోగే అవకాశాలున్నాయి. కొన్ని రోజులుగా అంతకంతకూ నీటి మట్టాలు పడిపోతున్నాయి. నాన్ ఆయకట్టు ప్రాం తాల్లో సాగునీటికోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి మొదటి వారంనుంచే ఎండలు తీవ్రమవుతు న్న విషయం తెలిసిందే. ఉమ్మడి నల్లగొండ జిల్లావ్యాప్తంగా ప్రస్తు తం 36.5 నుంచి 37 డిగ్రీలకు గరిష్ఠ ఉష్ణోగ్రత లు నమోదవుతుండడంతోపాటు భూగర్భజలాలు తగ్గి పంటలకు నీరందడంలేదు.నల్లగొండ జిల్లాలో ఫిబ్రవరి నెలాఖరు నాటికి జిల్లాలో సగటున భూగర్భజలాలు 7.74మీటర్లుగా నీటిమట్టం నమోదైంది. ఏప్రిల్, మే నెలల్లో ఎండల తీవ్రతకు భూగర్భజలాలు మరింత వేగవంతంగా పడిపోయే ప్రమాదం ఉంది. ముఖ్యంగా నీటిమట్టాలు పడిపోతుండటంతో బోర్లు ఎండిపోవడంతోపాటు ఆగుకుం టూ పోస్తున్నాయి. చేతికొచ్చే ముందు పంటలు ఎండిపోతుండటంతో రైతులు పంటలను కాపాడుకునేందుకు బోర్లను వేస్తున్నారు. దీంతో రైతులు అటు బోర్లు పడక ఇటు పంటలు ఎండిపోతుండటంతో ఆర్థికంగా నష్టపోతున్నారు. గత వర్షకాలంలో జిల్లా లో పెద్దగా వర్షాలు కురవక పోవడంతో చెరువులు, కుంటల్లో నీళ్లు లేకుండా పోయాయి. దీంతో భూగర్భజలాలు లేక బోరు బావులపై ప్రభావం చూపుతుంది. గత వానాకాలంలో ఆడపదడ పా కురిసిన వర్షాలతో పంటలు చేతికొచ్చిన యాసంగిలో మా త్రం కష్టాలు తప్పడంలేదు. వేలాది ఎకరాల్లో వరి పంటలతోపా టు పంటల తోటలు కూడా ఎండిపోతున్నాయి. నీటి ఎద్దడిని ఎదుర్కోవడం కోసం పెద్దఎత్తు న రైతులు బోర్లు వేస్తున్నారు. ఒక్కో రైతు ఏకంగా నాలుగైదు బోర్లు వేస్తున్నప్పటికీ నీటి చుక్క కూడా పడటంలేదు.

## నేతాజీ స్కూల్‌లో సావిత్రిబాయి పూలే వర్ధంతి



**మిర్యాలగూడ నవభూమి మార్చి 10:-** మిర్యాలగూడ పట్టణం హౌసింగ్ బోర్డులో నేతాజీ మెమోరియల్ హైస్కూల్లో సావిత్రి భాయ్ పూలే 128వ వర్ధంతి కార్యక్రమం సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ శ్రీపతి శ్రీనివాస్, ముఖ్య అతిధులు బీసీ సంక్షేమ సంఘం మహిళా కార్యదర్శి బంటు కవిత, ఎస్సి జిల్లా అధ్యక్షులు చిత్రం ఉమ, బీసీ సంఘం నాయకులు చేగొండి మురళీ యాదవ్ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా వారీ సేవలను గుర్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రదానోపాధ్యయులు బిమ్లానాయక్, ఉపాధ్యాయులు అలివేలు, నూరి, సునీత, కళ్యాణి, జబీన్, శామ్యూల్, వసంత, శోభ, సత్యం, సైదమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు

## సామూహిక శ్రీసాయిసత్య వ్రతాలు



**మిర్యాలగూడ మార్చి 10:-** మిర్యాలగూడ పట్టణం రైల్వే కాలనీ శ్రీ సాయి దత్త ఆశ్రమంలో సోమవారం శ్రీ సాయి సత్య వ్రతములను ఘనంగా నిర్వహించారు. ఆలయంలో నాగసాయి, దత్తాత్రేయ విగ్రహాలకు అభిషేకంల అనంతరం భక్తుల సామూహికంగా వ్రతములు చేశారు. పెద్ద ఎత్తున దంపతులు పాల్గొని పూజలు చేశారు. ఆలయ అధ్యక్ష కార్యదర్శులు గుండ శ్రీనివాస్, గుడుగుంట నరేందర్, మట్టయ్య, సోమన్న, జానకిరాముడు, వాసు, పద్మ, సీత, కళ్యాణి, భవాని, సుకన్య పాల్గొన్నారు.

## ప్రణయ్ హత్యతో 10 కుటుంబాలు ఆగం... చాలా నష్టపోయాం

### పరువు హత్యలు ఇప్పటికైనా ఆపాలి

### ప్రణయ్ సమాధి వద్ద నివాళులు:తండ్రి బాలస్వామి





**మిర్యాలగూడ నవభూమి, మార్చి 10:-** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో పట్టపగలు కులాంతర వివాహం చేసుకున్నందుకు తన కుమారుడు ప్రణయ్ ను హత్య చేసి పది కుటుంబాలను ఆగం చేశారని ఎవరు బాగు పడలేదని ప్రణయ్ తండ్రి పెరుమాల్ల బాలస్వామీఆవేదన వ్యక్తం చేశారు. నల్లగొండ రెండో అదనపు జిల్లా సెషన్స్ కోర్టు, ఎస్సి, ఎస్టీ అట్రోసిటీ కోర్టు సోమవారం ఇచ్చిన తీర్పుపై ఆయన స్పందించి ప్రణయ్ సమాధి వద్దకు వెళ్లి రోడిస్తూ కుటుంబ సభ్యులు పూలు సమర్పించి నివాళులర్పించి విలేఖరులతో మాట్లాడుతూ తాను కొడుకును, మనవడు తండ్రిని, భార్య భర్తను, తల్లి కొడుకును కోల్పోయారని చాలా నష్టపోయామని బాధ తీర్చ లేనిదని ఆయన అన్నారు. ఇలాంటి పరువు హత్యలు పునరావృత్తం కాకూడదని న్యాయమూర్తిఇచ్చిన తీర్పు, పోలీసు అధికారుల సహకారం సంపూర్ణంగా ఉందని న్యాయ వ్యవస్థపై గట్టి నమ్మకం కలిగించిందని ఆయన అన్నారు. ప్రణయ్ పరువు హత్య అనంతరం రాష్ట్రంలో ఇలాంటి హత్యలు ప్రారంభమయ్యాయని వీటికి అంతం పాలకాలనీ కోరారు. సమావేశంలో ప్రణయ్ తల్లి ప్రేమలత, తమ్ముడు అజయ్ ఉన్నారు. 3

## సంతు సేవాలాల్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని సూర్యాపేట కలెక్టర్‌కు వినతి



**తుంగతుర్తి, మార్చి 10 :** సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో సంతు సేవాలాల్ కమ్యూనిటీ భవన నిర్మాణ నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరుతూ సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు బీఆర్ఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ.. టెండర్ పూర్తి అయి 15 నెలలు అవుతున్నా అధికారులు స్థలం కేటాయించలేదని ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి స్థలం కేటాయించాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో గిరిజన మాజీ ప్రజా ప్రతినిధులు లాకావత్ మాన్సింగ్ నాయక్. ఆంగోతు నరేశ్, యాకూనాయక్, విరోజీ నాయక్, శ్రీశైలం, గోపగాని శ్రీను ఉన్నారు.

## చేతి సంచి పర్యావరణానికి మంచిది : గ్రీన్ క్లబ్ అధ్యక్షుడు నరేందర్



**చివ్వేంల, నవభూమి, :** చేతి సంచి పర్యావరణానికి మంచి అని గ్రీన్ క్లబ్ అధ్యక్షుడు ముప్పారపు నరేందర్ అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా చివ్వేంల మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేతి సంచి వాడకంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్‌తో కలిగే అనర్థాలు, డ్రైనేజీలు, పొడి చెత్తను వేరు చేయకుండా తడి, పొడి చెత్తను కలిపి కవర్లలో వేసి పారవేయడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. పశువులు, పక్షులు, జలచరాలు అన్ని కవర్లతో పాటు ఆహారం తింటుండంతో మృత్యువాత పడుతున్నట్లు చెప్పారు.ఆహార పదార్థాలను ప్లాస్టిక్ కవర్లలో తెచ్చుకుని తినడం ద్వారా క్యాన్సర్ వ్యాధికి గురికావడం జరుగుతుందన్నారు. జీవరాశి రక్షణకు, పర్యావరణ సమతుల్యతకు ఇంట్లో నుండి బయల్దేరేప్పుడే చేతి సంచి తీసుకుని వెళ్లడం మన విధిగా, బాధ్యతగా మారాలన్నారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు చేతి సంచులను బహుకరించారు. ఇంటి నుండి బయల్దేరేటప్పుడు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా చేతి సంచితో బయల్దేరాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పీవీ లక్ష్మీనారాయణ, తల్లాడ రామచంద్రయ్య పాల్గొన్నారు.

## సూర్యాపేటలో 12 అడుగుల ఆంజనేయ స్వామి విగ్రహావిష్కరణ

**సూర్యాపేట నవభూమి, :** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విజయంజనేయ స్వామి దేవస్థానంలో నూతనంగా ఏర్పాటు చేసిన 12 అడుగుల ఆంజనేయస్వామి విగ్రహాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంజనేయస్వామి విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసి అర్చకుల ఆశీర్వాదాలు అందుకున్నారు. తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకుడు రంగినేని ఉపేందర్ రావు ఆంజనేయస్వామి విగ్రహం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ సలహాదారులు నాగవెల్లి ప్రభాకర్, కీసర అంజన్‌రెడ్డి, వనమా సుభాష్, అధ్యక్షులు మండల్ రెడ్డి వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగవల్లి దశరథతో పాటు ఆలయ అర్చకులు మరిగంటి వరదాచార్యులు, రఘువరచార్యులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే 128 వర్ధంతి

**మిర్యాలగూడ, నవభూమి,** దేశంలో మహిళా మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి కెవిపిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు . ఈ సందర్భంగా కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెముడాల పరుశురాముడు మాట్లాడుతూ మహిళా సంఘసంస్కర్త ఉపాధ్యాయుని రచయిత్రి నిమ్న వర్గాలకే కాకుండా అన్ని వర్గాల మహిళలకు విద్య ఎంతో ముఖ్యమైనదని ఇల్లాలి చదువు ఇంటికి దీపంగా వెలుగునిస్తుందని తన భర్త మహాత్మ జ్యోతిరావు పూలే దగ్గర ప్రాథమిక విద్యా నేర్చుకొని ఆహ్మదనగర్ పూణే మహారాష్ట్రలో ఉపాధ్యాయ శిక్షణ పొంది, స్త్రీలు బాలికలు అంటరాని దళితకులాలు చదువుకోకూడదనే నియమ సాంప్రదాయాన్ని అధిగమించి ఎంతో సాహసంతో 1848లో తన భర్త జ్యోతిరావు పూలతో కలిసి నిమ్న కులాల బాలికల కోసం పూణేలో మొదటి పాఠశాలను ప్రారంభించిన మొదటి ఉపాధ్యాయురాలు ఆ మహాతల్లి, ఈ పాఠశాల నడవడం ఇష్టం లేక ఉన్నత అగ్రవర్గాలకు నచ్చలేదు,. మూసివేయాలని ఎంతో ప్రయత్నం చేశారు. ఆమెపై వేధింపులకు, భౌతిక దాడులకు పూనుకున్నారు. పాఠశాలకు నడిచి వెళ్లే దారిలో ఆ తల్లి పై బురద చల్లడం పేడ రాళ్లు విసరడం అసభ్య పదజాలంతో తిట్టడం చేసేవారు. అయినా తన లక్ష్యం విడువకుండా ఒక చీర తన బ్యాగులో పెట్టుకొని పాఠశాలకు పోయిన తర్వాత మార్చుకొని, బాలికలకు విద్యను అందించిన గొప్ప సంఘసంస్కర్త అదేవిధంగా ప్లేగు వ్యాధిగ్రస్తులకు ఏనలేని సేవ చేశారు. భర్త చితికి భార్య నిప్పు పెట్టకూడదనే సాంప్రదాయాన్ని ఉండేది.. అంత దుఃఖ సాగరంలో కూడా తన భర్త చితికి నిప్పు పెట్టిన గొప్ప సహాసవంతురాలు.. ఆసాంప్రదాయాని వ్యతిరేకించి ఆదర్శానికి పునాది వేసిన గొప్ప ఆదర్శవంత మార్గం ఈ సమాజానికి ఆ రోజుల్లో నిర్దేశించిన గొప్ప సంఘసంస్కర్తగా సమాజము గుర్తించవలసిన అవసరం ఎంతైనా ఉందని గమనంలో ఉంచుకోవాలని ఆ సందర్భంగా సమాజ అభివృద్ధికి చదువు ఎంతో ముఖ్యమైందన్నారు %ఖఅం-ఱఅఎష్ట్రుఖుతీబ%. కార్యక్రమంలో కెవిపిఎస్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు కోడి రెక్క మల్లయ్య ,దళిత సంఘాల నాయకులు ముండ్ల గిరి కాంతయ్య, కెవిపిఎస్ జిల్లా నాయకులు దైవ జనార్ధన్ దున్నచాలు బొల్లంపల్లి రవి తలపల్లి నాగయ్య, కోడైరెక్క చినప్ప పాల్గొన్నారు

